# ఆడంబరంగా దీక్షిత పుష్పాలంకరణ వేడుకలు

• చిరంజీని ఆశీర్వదించిన ప్రముఖులు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

వైరాలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ రాజకీయ సలహాదారు నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతుల కూతురు అల్లుడైన వేంశెట్టి సురేష్ దివ్య కూతురు దీక్షిత పుష్పాలంకరణ వేడుకలు విశేషంగా ఆడంబరంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు తెలుపుతూ వెనకటి రోజుల్లో పుష్పావతి కాకముందే పెళ్లిళ్లు చేసేవారని అప్పట్లో బంధువుల ద్వారా సంబంధాలు వచ్చేసేవని కొంతకాలం తర్వాత మరీ చిన్న వయసులో చేయరాదని శాస్త్రీయ దృక్పథం పెరగడంతో పుష్పావతి అయ్యాక పెళ్లిళ్లు చేస్తూ వచ్చారని సమాచార సౌకర్యాలు తక్కువ ఉన్న కాలంలో వధూవరులను వెదగటం కష్టంగా ఉండేది ఈ దశలో శు భకార్యాల ద్వారా పని సులభం ఏది అని ఇక పుష్పాలంకరణ ఉత్సవశీబాగా చేస్తే ఎక్కువమంది బంధుమిత్రులు వస్తారని తద్వారా అమ్మాయిని చూసి ఇష్టపడి తమ అబ్బాయికి పెళ్లి చేసుకుంటారని అప్పటి వారి





ఉద్దేశం అందుచేత ఈ పుష్పాలంకరణ వేడుకలు ఉత్సాహంగా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వారు తెలిపారు. అనంతరం దీక్షిత నాయనమ్మ బామ్మ వేంశెట్టి నాగయ్య ఉపేంద్రమ్మ తాతయ్య అమ్మమ్మ నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులు బంధువులు చిరంజీవి దీక్షితను ఆశీర్వదించారు చిరంజీవి దీక్షతను ఆశీర్వదించిన ప్రముఖుల్లో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు టి పి సి సి ప్రధానకార్యదర్శి కట్ల రంగారావు సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు జిల్లా కాంగ్రెస్ మెడికల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ మాజీ ఎంపీపీ కట్టాకృష్ణ అర్జునరావు ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఉంద్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ లగడపాటి ప్రభాకర్ రావు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి మాదినేని సునీత నల్లమోతు శైలజ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి దంపతులు నూకల ప్రసాదరావు అన్నపూర్ణ దంపతులు మిట్టపల్లి సత్యంబాబు రాజ్యలక్ష్మి దంపతులు వజినేపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొ ల్లా రాంబాబు సెక్రెటరీ కొదుమూరు రవి చక్రవర్తి మాదినేని రామనారాయణ కట్టానాగేశ్వరరావు నంబూరు శ్రీనివాసరావు శీలం చంద్రశేఖర్ రెడ్డి పమ్మి అశోక్ నంబూరు రామారావు బానోతు మనిషా లక్ష్మి మాదినేని నాగరాణి మిట్టపల్లి సుధ సుగ్గల మాధవి రాయపూడి రజిని మిట్టపల్లి మహాలక్ష్మి తదితరులు దీక్షితను ఆశీర్వదించారు.

## వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

•ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి వేడుకలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 ( అక్షరం న్యూస్)

వైరా మండల పార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త, భారత ఉపప్రధాని డా. బాబు జగ్జీవనరామ్ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం. అతని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాస్ రావు, పువ్వాళ్ళ రాము, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, పెద్దపోలు లక్ష్మయ్య, కర్నాటి హనుమంతరావు, చెరుకూరి కిరణ్, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, కన్నెగటి నగేష్, జాలాది రామకృష్ణ, తెళ్ళురి వీరయ్య, ఆది ఆనందరావు, ఏదునూరి కోటయ్య, బత్తుల శ్రీను, బండారు నాగరాజు, కన్నెగటి హుస్సేన్, బొడ్డు కృష్ణ, నారపోగు రవి, కంభపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురం గ్రామంలో గ్రంధాలయం ను ప్రారంభించినలి

•సర్పంచ్, ఉప సర్పంచ్‌లి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

క్రీస్తు శేషులు కేతినేని చలమయ్య, భద్రమ్మ కుమారుడు కేతినేని బాబు జ్ఞాపకార్థం అంజనాపురం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు సహకరించిన దాతల ఆధ్వర్యంలోటిడిపి రాష్ట్ర నాయకులు కేతినేని హరీష్ చంద్ర సర్పంచ్ రాధాకృష్ణయ్య ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాలే దేవాలయాలని ప్రతి ఒక్కరు గ్రంథాలయంలో దినపత్రికలు చూసే అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చలపతిరావు కిన్నెర వెంకటేశ్వరరావు కేతినేని వీరరామారావు కేతినేని వెంకట రామారావు అనుములు రాంబాబు చందా వెంకటేశ్వర్లు భూక్యా బాబు. బంటి భూక్యా.వంశీ అఖిల్ గోపి అశోక్ చంద్రయ్య. నాగయ్య తేజావత్ రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా ముందున్న లక్ష్యం.. సర్పంచ్

• ఈవో భవనానికి శంకుస్థాపన చేసిన గొల్లగూడెం గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ.

• కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు.

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈవో భవనానికి గొల్లగూడెం గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అభ్యున్నత కోసం ఏర్పాటుచేసిన ఈ భవనం ఎంతోమంది మహిళలకు ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామంలో ఉన్న పలు గ్రూపు మహిళా సభ్యులందరూ వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న బీసీ సెల్ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ, మహిళలను మరింత అభివృద్ధి పథంలో తీసుకొస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బీసీ సెల్ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, సీసీ భద్రమ్మ, ఉపసర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి కృష్ణ, వార్డు మెంబర్లు కోడూరు దుర్గారావు, నాయకులు కాపా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇశ్నేపల్లి వీరయ్య, బొగ్గుల పుల్లారెడ్డి, కోడూరు సత్యం, ఇస్నేపల్లి సుందర్ రావు, ఇస్నెపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కొత్త ఓట్లను చేర్పించే బాధ్యత బి ఎల్ ఓ. బిఎల్. ఏ లదే..

•సత్తుపల్లి నియోజకవర్గం బిఎల్ఏల ఇంచార్జ్ రాయల రాము

•సమావేశంలో పాల్గొన్న..నూతనకల్ సర్పంచ్ శ్రీదేవి, నాయకులు గణేశుల రవి,అడపా అనిల్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

కొత్తగా ఓట్లు చేర్చే బాధ్యత ఆ బూత్ కు చెందిన బిఎల్ఓ బి ఎల్ ఎ లదే అని అన్నారు.

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం బిఎల్ఏ ఇంచార్జ్ రాయల రాము పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఓటర్ నమోదు ప్రక్రియ (సర్) కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో గ్రామంలో ఓటర్ నమోదు ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాన్నిసోమవారం కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం బిఎల్ఏ ఇంచార్జ్ రాయల రాము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఓటు నమోదు ప్రక్రియ ఎలా చేపట్టాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఓటు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు అందజేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాంబాబు, గ్రామస్తులు, బూతు లెవల్ నాయకులు పాల్గొన్నారు.

## కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి అరెస్ట్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 ( అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలోని శనివారం రాత్రి కన్న కొడుకుని కడతేర్చిన కసాయి తండ్రినీ పోలీసుల రెస్ట్ చేశారు. చెడు వ్యసనాలకు బానిసై వివిధ నేరాలకు పాల్పడుతూ పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన కొత్తపల్లి సీతారాములు చెడు వ్యసనాలకు సరిపడా డబ్బులు లేకపోవడంతో అతని కుటుంబంతో సహా ఉంటున్న ఇల్లు అమ్మకానికి బేరాలు తీసుకొస్తుండగా అతని భార్య కుమారుడు కిరణ్ ఒప్పుకోకపోవడంతో పలుమార్లు కుమారుడిని ఇల్లు ఖాళీ చేయమని చెప్పినా వినకపోవడంతో కుమారుడిని చంపితేనే అతడికి ఇల్లు అమ్ముకోవటం వీలవుతుందని భావించి ముందస్తు పథకం ప్రకారం నిందితుడు సీతారాములు జులై 3న సాయంత్రం తన కుమారుని కల్లూరు లో ఉన్న ఒక బెల్ట్ షాపుకి తీసుకెళ్లి మద్యం తాపించి గాడ నిద్రలో ఉండగా పథకం ప్రకారం సీతారాములు కిరణ్ కుమార్ తలపై రోకలిబండతో గట్టిగా మోదీ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతుండగా కొడుకు చనిపోయాడని భావించి సీతారాముల తన యొక్క ఆటోలు అక్కడ నుంచి పరారయ్యాడు. గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు, విసన్నపేట ప్రయాణ ప్రాంతాలలో తిరుగుతూ సోమవారం కల్లూరు వైపునకు ఆటోలో వస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అతనిని వెతుకుతున్న పోలీసులు ముగ్గ వెంకటాపురం గ్రామం వద్ద సీతారాములను అదుపులోకి తీసుకొని విచారించగా సీతారాములు నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి ఆటో నేరనుకో ఉపయోగించిన రోకలి బండను పలువురు సమక్షంలో సీజ్ చేశారు. అనంతరం ముద్దాయిని రిమాండ్ నిమిత్తం సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

• జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

• ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పివోకేలో మళ్లీ నిరసనలు

- రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు
- పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి
- భారత్ సాయం కొందరి అభ్యర్థన

శ్రీనగర్,జూలై6 పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళన కారులను అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. జులై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాక్ సర్కారుకు అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్షమశిక్షణతో వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణిచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడిచిపెట్టాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రజల డిమాండ్లకు తూటాలతో స్పందిస్తే.. తమకు ఇతర మార్గాలు ఉన్నాయని పాక్ ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించింది. కాగా.. జేఏఏసీ నేత సర్దార్ అమన్ ఖాన్ మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'మాకు భారత్ సహాయం కావాలి. ఆహారపదార్థాలు, నిత్యావసరాల కొరత ఉంది. మానవతా సాయం అందించండి' అని

ఆయన కోరినట్టుగా ఆ వీడియోలో ఉండటం గమనార్హం. నిరసనలను కఠినంగా అణచివేస్తోన్న పాక్.. ఆర్థిక దిగ్బంధనాన్ని విధించిదని అందులో ఆరోపించారు. పరిస్థితులు మరింత దిగజారితే పౌరులు భారత్‌కు వచ్చేందుకు వీలుగా నియంత్రణ రేఖ వెంట సరిహద్దును తెరవాలని అమన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. గత కొన్నిరోజులుగా పీఓకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళనలకు మద్దతు ఇస్తున్న జేఏఏసీని పాక్ ప్రభుత్వం ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద నిషేధించింది. ఈ కమిటీకి చెందిన 600 మంది నాయకులు, కార్యకర్తలను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. నిరసనకారులను అణచివేయడానికి పీఓకేలోకి వెళ్తున్న నిత్యావసర సరకులు, ఆహార పదార్థాలు, అత్యవసర మందులను ప్రభుత్వం అడ్డుకుంది.

# పశ్చిమాసియలో దారికొస్తున్న పరిస్థితి

**చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ దేశాల నిర్ణయం**

న్యూఢిల్లీ,జూలై6 పశ్చిమాసియాలో ఉద్రిక్తత తగ్గిన నేపథ్యంలో ముడి చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ కూటమికి చెందిన 7 దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఒపెక్ ప్లస్‌కు చెందిన సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, కువైట్, కజక్‌స్థాన్, అల్జీరియా, ఒమన్ దేశాలు ఆగస్టు నుంచి రోజుకు 1,88,000 బారెళ్ల అదనపు ఆయిల్ ఉత్పత్తి చేయడానికి అంగీకరించాయి. ఒపెక్ కూటమి నెలవారీ ఆయిల్ ఉత్పత్తిని పెంచడం ఇది వరుసగా ఐదవసారి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలను స్థిరంగా ఉంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయిల్ ఉత్పత్తిని పెంచడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో చమురు కొరత లేకుండా చూస్తూనే.. ధరలు మరీ పడిపోకుండా సమతుల్యతను కాపాడాలని ఒపెక్ భావిస్తోంది. గ్లోబల్ మార్కెట్లో చమురు ధరల్లో వచ్చే మార్పులు ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు, ద్రవ్యోల్బణంపై నేరుగా ప్రభావం చూపుతాయి. గత మార్చి నెలలో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 120 డాలర్ల వరకు చేరింది. ఇప్పుడు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో ధరలు మళ్లీ పాత స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఒపెక్ ప్లస్ దేశాల అదనపు ఆయిల్ ఉత్పత్తి వల్ల భారత్ లాంటి చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడే దేశాలకు కొంత ఉపశమనం లభించనుంది. దేశంలో చమురు ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది.

# బెంగాల్లో మూడు రాజ్యసభ స్థానాలకు నోటి ఫికేషన్

**24న ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల**

కోల్‌కతా,జూలై6 పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారైక్ రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ఎన్నికల సంఘం ఈ మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. జులై 24వ తేదీన మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జూలై 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. నామినేషన్ల సమర్పణకు జూలై 14 ఆఖరి తేదీ అని పేర్కొంది. ఎన్నికల సంఘం మూడు ఖాళీలను విడివిడిగా పరిగణిస్తూ ప్రత్యేకంగా నోటిఫికేషన్లు జారీ చేసి, పోలింగ్ నిర్వహించనుంది. జులై 24వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పేపర్‌పై

ఓటు వేయడానికి రిటర్నింగ్ అధికారి ఇచ్చే ప్రత్యేక ఊదా రంగు పెన్ను మాత్రమే వాడాలని, ఇతర పెన్నులు వాడితే ఓటు రద్దవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఇక, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుంది. ఓట్ల లెక్కింపు పూర్తైన వెంటనే ఫలితాలు వెల్లడించనున్నారు.

# రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

- అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాల ఏర్పాటు
- బిసి సంక్షేమశృాఖ మంత్రి సవిత వెల్లడి

అమరావతి,జూలై6 రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి సవిత చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 109 గురుకులాలకు అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ ప్రవేశాల కోసం టేకులోడు, సింహాచలంలో రెండు ఎక్స్‌లెన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.బీసీ సంక్షేమానికి తొలి మూడు బడ్జెట్లలో వరుసగా రూ.39 వేల కోట్లు, రూ.47 వేల కోట్లు, రూ.51 వేల కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సవిత తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూడో బ్జడెట్‌లో బీసీల సంక్షేమం కోసం రికార్డు స్థాయిలో రూ.51 వేల కోట్లు కేటాయించామన్నారు. ఆరు బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రూ.26.71 కోట్లతో 62 ఎంజేపీ గురుకుల భవనాల మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడా సామగ్రి, ట్రాక్‌సూట్లను అందజేస్తున్నామన్నారు. చెస్‌లో ప్రతిభ పెంపొందించేందుకు ఏపీ చెస్ అకాడమీతో ఎంవోయూ కుదుర్చుకున్నామని తెలిపారు. 998 బీసీ హాస్టళ్లలో 85 వేల మంది విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో 300 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..
- లబ్ధిదారులకు రూ. 88 లక్షల మేరకు ఆర్థిక చేయూత చెక్కుల పంపిణీలో పాల్గొన్న...
- డీసీసీ అధ్యక్షులు నూతి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు.




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు




పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులకు భోజన సదుపాయం.. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



- ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం..
- చింతకాని మండలంలో జగన్నాథపురం వద్ద సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం(మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బందీ చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## నాగార్జున వందో సినిమాలో టబూ

- నెగెటివ్ షేడ్‌లో ఉంటుందుంటూ ప్రచారం



టాలీవుడ్ కింగ్ నాగార్జున కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న 100వ సినిమాపై అభిమానుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున, తన మైలు రాయి చిత్రం కింగ్100 కు సంబం ధించిన అధికారిక అప్‌డేట్‌ను జూలై 10 తర్వాత వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సోషల్ మీడియాలో చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటివరకు చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ టబూ కీలక పాత్రలో కనిపించనున్నట్లు, అంతేకాదు ఆమె ఈసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న ప్రధాన ప్రతినాయక పాత్రను పోషించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. గతంలో నాగార్జున, టబూ కలిసి నటించిన సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే ఈసారి కూడా ఇద్దరూ జంటగా కనిపిస్తారని చాలామంది భావించారు. అయితే తాజా ప్రచారం ప్రకారం, టబూ ఈ చిత్రంలో హీరోయిన్‌గా కాకుండా నాగార్జునకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకురాలి పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఈ వార్త నిజమైతే, ఇద్దరూ తొలిసారి పూర్తిగా భిన్నమైన పాత్రల్లో తలపడే అవకాశం ఉంటుంది. తండ్రి- కూతురు మధ్య సాగే భావోద్వేగ కథ ఈ సినిమాకు ప్రధాన బలంగా ఉండనుందని టాక్. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తుం డగా, యువ నటి సుష్మిత భట్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించేందుకు మేకర్స్ ఇప్పటికే పలుమాసాలుగా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. టైటిల్, నటీనటులు, ఫస్ట్ లుక్, షూటింగ్ అప్‌డేట్స్ వంటి కీలక విషయాలపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## నిర్మాతగా ప్రదీప్ రంగనాథ్ కొత్త అవతారం




వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తమిళ యువ నటుడు, దర్శకుడు ప్రదీప్ రంగనాథ్ ఇప్పుడు నిర్మాతగా అవతారం ఎత్తబోతున్నారు. లవ్ టుడే, డ్రాగన్ వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఆయన, ఇటీవల విడుదలైన సినిమాతో మాత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయారు. ఈ సినిమా నిరాశపరిచినప్పటికీ ప్రదీప్ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నటుడు, దర్శకుడు, కథా రచయిత, గేయ రచయితగా తన ప్రతిభను చాటుకున్న ప్రదీప్ రంగనాథన్.. ఇప్పుడు నిర్మాతగానూ అడుగుపెడుతున్నారు. తాజాగా పీఆర్ షో అనే సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించిన ఆయన, ఆ బ్యానర్‌పై తొలి చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో 'ప్రేమలు', 'డ్యూడ్' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మమిత బైజు కథానాయికగా నటిస్తోంది. దర్శకుడిగా పేరు తెచ్చుకుని, ప్రస్తుతం నటుడిగానూ రాణిస్తున్న అశ్వత్ మారిముత్తు కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే ఈ సినిమాతో అనామిక మహి వెండితెరకు పరిచయం కానుండగా, తెలుగు నటుడు శివాజీ సొంటినేని, నటి స్వాసిక ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి మరో ప్రత్యేక ఆకర్షణ 'ది ఆల్ఫా యూనిట్'. ఆరుగురు యువ దర్శకులతో ఫిల్మ్‌మేకింగ్ చేయడం. విశాల్ టీఆర్, యశ్ వి, నరేన్ సౌదా, చాణక్యన్ ఆర్, ధనుష్ కుమార్, ఇళంపరితి ఈ సినిమాకు సంయుక్తంగా దర్శకత్వం వహించనున్నారు. ఈ వినూత్న ప్రయత్నం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి కథను స్వయంగా ప్రదీప్ రంగనాథన్ అందించగా, యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం సమకూరుస్తున్నారు. సినిమా ప్రకటన సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఇందులో నటీనటులు, సాంకేతిక బృందాన్ని పరిచయం చేస్తూ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారు. నిర్మాతగా ప్రదీప్ రంగనాథన్ ప్రారంభిస్తున్న ఈ కొత్త ప్రయాణం ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు

భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లు మైదానంలో పరుగుల వరద పారిస్తూ సరికొత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంటున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియా యువ సంచలనం, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ తెలుగు కుర్రాడు చెలరేగి ఆడి సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్స్ చరిత్రలో అత్యంత తక్కువ వయస్సులోనే 1500 పరుగుల మార్కును దాటిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టడం విశేషం. క్రికెట్ మైదానంలో రికార్డులు సృష్టించడం, అవి బద్దలవడం సహజమే అయినా.. దేశానికి చెందిన ఇద్దరు యువ తారల మధ్య జరిగిన ఈ పరుగుల పోటీ అభిమానులకు అసలైన మజాను అందించింది. ఇంగ్లాండ్ పర్యటనలో జులై 1వ తేదీన జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో అంతర్జాతీయ టీ20ల్లో 1500 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఆ సమయంలో భారతదేశం తరఫున అత్యంత పిన్న వయస్సులో ఈ ఘనత సాధించిన రికార్డు అభిషేక్ పేరిట నమోదైంది.

# ఖమ్మంలో విద్యా ముసుగులో వేల కోట్ల దోపిడీ




- పుస్తకాల పేరిట ప్రజల జేబులపై ప్రైవేటు పాఠశాలల దాడి
- విద్యాశాఖ మౌనంతో ప్రైవేటు స్కూళ్లకు అడ్డుకట్ట లేదా
- రెండో తరగతి పుస్తకాలకే రూ.5 వేలు తల్లిదండ్రుల గుండెల్లో గుబులు
- చదువు హక్కా... లేక డబ్బున్నవారికే పరిమితమా

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరం న్యూస్)

విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. కానీ అదే విద్య ఇప్పుడు కొందరు ప్రైవేటు విద్యాసంస్థలకు కోట్లాది రూపాయల వ్యాపారంగా మారిందనే ఆరోపణలు ఖమ్మం జిల్లాలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఒకవైపు ఫీజుల భారం, మరోవైపు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల పేరుతో అడ్డగోలు వసూళ్లు చేస్తూ తల్లిదండ్రుల ఆర్థిక స్థితిని కుదేలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలు ప్రజా సంఘాలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఫిర్యాదులు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు నిశ్శబ్దంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు మరింత తీవ్రం కావడంతో జిల్లా వ్యాప్తంగా ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### విద్య పేరిట వ్యాపార సామ్రాజ్యం..!

ఖమ్మం జిల్లాలో అనేక ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలను పక్కనపెట్టి విద్యను పూర్తిస్థాయి వ్యాపారంగా మార్చేశాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన ప్రతిసారీ తల్లిదండ్రులకు ఫీజుల కంటే ఎక్కువగా పుస్తకాలు, స్టడీ మెటీరియల్, యూనిఫాంలు, ఇతర సామగ్రి పేరుతో భారీ బిల్లులు అందిస్తున్నారని పలువురు వాపోతున్నారు. చదువు కోసం తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని చెప్పడంతో అప్పులు చేసి అయినా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రెండో తరగతి పుస్తకాలకే రూ.5 వేలా..?

తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న అంశం పుస్తకాల ధరలు. రెండో తరగతి చదివే విద్యార్థికి అవసరమైన పుస్తకాలకే సుమారు రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పై తరగతులకు వెళ్లే కొద్దీ ఈ మొత్తం మరింత పెరుగుతోందని చెబుతున్నారు. సాధారణ మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే పుస్తకాలను ప్రత్యేకంగా ముద్రించామని చెప్పి పలుమార్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### పాఠశాల ప్రాంగణాలే విక్రయ కేంద్రాలా..?

నిబంధనల ప్రకారం పాఠశాల ఆవరణలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకూడదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, అనేక ప్రైవేటు పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తల్లిదండ్రులు బయట నుంచి కొనుగోలు చేసే అవకాశమే లేకుండా పాఠశాలలే నిర్దేశించిన పుస్తకాలను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారనే వాదనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పోటీ లేకపోవడంతో ధరలను యాజమాన్యాలు తమకు అనుకూలంగా నిర్ణయిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫిర్యాదులు చేసినా స్పందన లేదనే విమర్శలు

ఈ వ్యవహారంపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు నిర్వహించినట్లు చూపించి, ఆ తర్వాత వ్యవహారాన్ని పక్కనపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన యంత్రాంగమే మౌనంగా ఉండటంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారం

ఒక కుటుంబంలో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నట్లయితే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ఇతర ప్రత్యేక చార్జీలతో లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఇది భరించలేని భారంగా మారిందని పేర్కొంటున్నారు.

### చదువు హక్కు... ధనికులకే పరిమితమవుతోందా..?

పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యానికి విరుద్ధంగా ప్రస్తుత పరిస్థితులు మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. విద్య ఖరీదైన వస్తువుగా మారితే ప్రతిభ ఉన్నా అనేక మంది పిల్లలు వెనుకబడిపోయే ప్రమాదం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చే ధోరణిని నియంత్రించకపోతే భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### అధికారులు స్పందించాల్సిన సమయం ఇదే

ప్రైవేటు విద్యాసంస్థల్లో పుస్తకాల విక్రయాలు, ఫీజుల వసూళ్లు, నిబంధనల అమలుపై జిల్లా విద్యాశాఖ సమగ్ర విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే బాధ్యులైన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**తరువాయి కథనం... మరిన్ని సంచలన వివరాలు**

**ఖమ్మం జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఫీజుల నిర్మాణం, పుస్తకాల సరఫరా విధానం, యూనిఫాంల కొనుగోలు విధానం, నిబంధనల అమలు, తల్లిదండ్రుల ఫిర్యాదులు, అధికారుల స్పందన, సంబంధిత చట్టాలు, జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న వ్యవస్థపై మరిన్ని వివరాలతో ప్రత్యేక పరిశోధనాత్మక కథనం త్వరలో.**

## ఘన స్వాగతం మధ్య పదవీ బాధ్యతలు చేపట్టిన పూసం నీరజ






సూర్యాపేట/నేరేడుచర్ల, జూలై 6: అక్షరం న్యూస్‌నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా పూసం నీరజ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లా ఇల్లందులో రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా, పూర్తి అదనపు బాధ్యతల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించిన ఆమె ఇటీవల పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పి. వెంకటరమణ నుంచి ప్రిన్సిపల్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు, ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్ డాక్టర్ పి. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రిన్సిపల్స్ సంఘం గౌరవాధ్యక్షుడు కేవీస్ రామారావు, ప్రిన్సిపల్స్ సంఘ నాయకులు శేషుబాబు, పి. శంకర్, ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం నాయకులు ఖుర్షీద్ హమ్మద్, ప్రమీల, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ పవన్, గీతాబాయి, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, ధనమ్మ, నవీన జ్యోతి, ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దిమడుగు సైదులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని నూతన ప్రిన్సిపల్ పూసం నీరజను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609